# సమాచార హక్కు చట్టం అమలుతో పాలనలో కీలక మార్పులు

పొన్నలూరు ప్రజలకి చేరువ ప్రతినిధి

ప్రతి పౌరుడికి సమాచార హక్కు చట్టం బ్రహ్మాస్త్రం లాంటిదని తహసీల్దార్ వి. పుల్లారావు, డిప్యూటీ తహసీల్దార్ స్రవంతి లు అన్నారు. సమాచార హక్కు చట్టం 20వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం పొన్నలూరు మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ, సమావేశం నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వి. పుల్లారావు, డి. టి. స్రవంతి లు మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో ర్యాలీ, సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. పారదర్శకమైన పాలనకు ఆర్టిఐ ఉపయోగ పడుతుందన్నారు. పాలనలో పారదర్శకత, జవాబుదారితనం తీసుకురావడం కోసం సమాచార హక్కు చట్టం 2005 అమలులోకి వచ్చిందని, తద్వారా పాలనలో కీలక మార్పులు వచ్చాయని అన్నారు. ఈ చట్టం అమలు కాకముందు ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించి, ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు ఎలాంటి సమాచారం అందేది కాదన్నారు. కానీ 2005 సంవత్సరంలో అమల్లోకి వచ్చిన సమాచార హక్కు చట్టంతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. పాలనలో పారదర్శకతను అమలు చేసేందుకు సమాచార హక్కు చట్టం కీలక మార్పులు తీసుకువచ్చిందన్నారు. ప్రజలకు జవాబుదారీతనం, పారదర్శకంగా పనిచేసేందుకు సమాచార హక్కు చట్టం దోహదపడుతుందన్నారు. సమాచార హక్కు చట్టంతో పాలనలో పారదర్శకత, జవాబుదారితనం, పెరుగుతుందని అన్నారు. సమాచార హక్కు చట్టం




సామాన్యుడికి అధికారులకు మధ్య వారధిగా పనిచేస్తుందన్నారు. సమాచార హక్కు చట్టంపై ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ చట్టం ద్వారా ప్రభుత్వ కార్యాలయాలు జవాబుదారితనంతో పని చేస్తాయని గుర్తు చేశారు. ప్రజలు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని అవసరమైన సమాచారాన్ని పొందవచ్చని తెలిపారు. ప్రముఖ జర్నలిస్టు ఆర్టిఐ ప్రచార సమితి ప్రకాశం, నెల్లూరు జిల్లాల ఇంచార్జ్ షేక్ హుస్సేన్ మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం అమలుకు ప్రభుత్వం అవసరమైన నిధులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ చట్టాన్ని వ్యక్తిగత అవసరాలకు కాకుండా.. సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగించాలి'అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కర్ణ కోటిరెడ్డి, రెవిన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

# ఈ నెల15న జిల్లా వ్యాప్తగా మండల కేంద్రాల్లో ఆందోళన

దేవరాపల్లి ప్రజలకి చేరువ ప్రతినిధి.

ప్రభుత్వ, పోలీసులు తీరును ఖండిస్తు ఈనెల 15 న జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లోను ఆందోళనలు చేపడ తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న స్పష్టం చేసారు నక్కపల్లి మండలం లోని సిపిఎం జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు యం అప్పలరాజు గ్రుహ నిర్బాంధాన్ని ఖండిస్తు ఆదివారం దేవరాపల్లిలో సిపిఎం శ్రేణులతో నిర్సన తెలిపారు అనంతరం అయిన మాట్లాడారు నక్కపల్లి మండలంలో రాజయ్య పేటలో బల్క్ డ్రగ్స్ పార్క్ కు వ్యతిరేకంగా వేలాది మంది మత్స్యకారులు సాంతియుతంగా అందోన చేస్తున్నారని దీన్ని పరిశీలించ డానికి రాష్ట్ర హోంమంత్రి అనితగారు గతనెల 29 న వెళ్ళారని తెలిపారు ఈ సందర్భంగా మత్స్యకారులు కారును అడ్డుకుని ఆందోళన చేపట్టారని దీనికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు యం అప్పలరాజె కారణ మంటూ నాటి నుండి నేటివరకు అప్పలరాజును గ్రుహ నిర్బంధంలో ఉంచి కనీష అవసరాలకు కూడా వెళ్ళనియ్య కుండా చేయడం జరుగుతుందని ఇది పూర్తిగా అప్రజాస్వామిక మన్నారు ప్రభుత్వం ఈవిధంగా చేయడాన్ని వెంకన్న తీవ్రంగా తప్పు బట్టారు ప్రజా ఉద్యమ కారుల పై పోలీసులు రోడ్డుకాసి దొంగలకు ఇంటి దగ్గర కాపలా పెట్టినట్లు పెట్టడం అత్యంత హెయమైన చర్యని అన్నారు ఇటువంటి చర్యలు వల్లనే పోలీసులు పై ప్రజలకు పూర్తిగా విశ్వాసం గౌరవం పోతుందని తెలిపారు ప్రభుత్వం పోలీసులు అప్పరాజు గ్రుహ నిర్బంధం ఆపాక పోతే జిల్లా లోని మొత్తం సిపిఎం పార్టీ క్యాడర్ ను సభ్యులను ఛలో,నక్కపల్లి కార్యక్రమం చేపడతామని స్పష్టం చేశారు ఇప్పటికే నక్కపల్లి మండలం రాజయ్య పేటలో బల్క్ డ్రంగ్ పార్క్ వద్దంటు మత్స్యకారులు శాంతి యుతంగా నిరసన తెలియ జేస్తున్నారని ప్రజలపై ప్రభుత్వానికి ఏమాత్రం గౌరవం ఉన్న వెంటనే నిలుపుదల చేయాలి తప్ప మత్స్యకారుల అభిప్రాయాలను గౌరవించి కుండా బల్క్డ్రగ్ పార్క్ ఎర్పాటు చేస్తామంటె జిల్లాలోని మత్స్యకారులు అందరు చూస్తు ఊరుకోరని ప్రభుత్వానికి తగిన గుణపాఠం చేబుతారని తెలిపారు ప్రజా స్వామ్యంలో నిరసనను స్వేచ్చగా తెలియ జేసే హక్కు ప్రజలకు ఉంటుందన్నారు గంగమ్మను నమ్ముకోని




బ్రతుకు తున్న మత్స్యకారులపైన పదేపదే నిర్భందాలు ప్రయోగించడం అప్రజాస్వామికంగా వ్యవ హారించడం తీవ్ర అభ్యంతర కరమన్నారు ప్రతి పక్షంలో ఉన్నప్పుడు బల్క్డ్రగ్ పార్కు ప్రమాద కరమని నిన దించిన హోమంత్రి అనిత గారికీ నేడు అధి కారంలోకి రాగానే బల్క్ డ్రంగ్ పార్క్ ప్రమాదకరం కాకుండా పోతుందా అని ప్రశ్నించారు అనిత గారు ఇటు వంటి చర్యలకు పూనుకుంటే ప్రజలకు భవిష్యత్తు లో తగిన బుద్ధి చెబుతారని తెలిపారు బల్క్ డ్రగ్ పార్క్తో మత్స్యకారుల జీవ నోపాధి, స్థానిక ప్రజల ఆరోగ్యం, పర్యా వరణానికి తీవ్ర ప్రమాదం ఏర్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ పార్క్ నిర్మాణంతో సముద్ర కాలుష్యం పెరిగి మత్స్య సంపద నాశనం అవుతుందని. దీని ఫలితంగా వేలాది కుటుంబాలు తమ జీవనా ధారాన్ని కోల్పోతారని అన్నారు ప్రభుత్వం అభివృద్ధి పేరిట ప్రజల పునరా వాసం,జీవన భద్ర తలను పక్కన పెట్టి, కార్పొరేట్ లాభాల కోసం మాత్రమే కృషి చేస్తోందని. ప్రజల మనో భావాలను గౌరవించ కుండా, స్థానిక ప్రజల అభి ప్రాయాన్ని పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం ఈవిధంగా వ్యవహరించడం సరైనది కాదని వెంటనే పోలీసులు నిర్బంధాన్ని ఆపాలని సిపిఎం పార్టీ అప్పలరాజు గ్రుహ నిర్బందాన్ని ఆపాలని లెదంటే ఈనెల 15 జిల్లా లోని అన్నిమండలాల్లోను అందోనులు చేస్తామని తెలిపారు దీనికి ప్రజాస్వామ్య వాదులు వామపక్ష ప్రజాసంఘాలు స్వచ్ఛందంగాగా పాల్గోని జయప్రదం చేయాలని వెంకన్న కోరారు

# కనిగిరిలో నేడు నకిలీ మద్యం పై వైసిపి నిరసన ర్యాలీ



కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి

వైసిపి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నకిలీ మద్యాన్ని ఒక కుటీర పరిశ్రమలాగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో తయారుచేసి ప్రజల ప్రాణాలని హరిస్తున్నటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నియోజకవర్గం వైఎస్సార్సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం (13-10-25) ఉదయం 9:30 గంటలకు మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ఇంటి వద్ద నుండి ఒంగోలు బస్టాండు వద్ద ఉన్న ప్రొబిషన్ ఎక్సైజ్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీగా వెళ్లి ఎక్సైజ్ అధికారులకు వినతి పత్రం సమర్పించు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున మున్సిపల్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు,ఎంపీపీలు, జడ్పీటీసీలు, కౌన్సిల్లర్లు,కో-ఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి లలో గల వివిధ అనుబంధ విభాగాల సభ్యులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా సభ్యులు,పార్టీ అభిమానులు తదితరులు పాల్గొని ఈ నిరసన కార్యక్రమాన్ని జయప్రదంచేయాలని కోరారు .

# రోడ్డున పడ్డ గిరిజన గురుకుల ఉపాధ్యాయులు

**- గిరిజన గురుకుల ఉపాధ్యాయుల రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నాయక్**




అల్లూరి జిల్లా ప్రజలకి చేరువ ప్రతినిధి

గిరిజన గురుకుల పాఠశాలలో సుమారుగా 15 నుండి 20 సంవత్సరాలు విద్యార్థిని విద్యార్థులకు విద్యని అందించిన ఉపాధ్యాయులకు మెగా డీఎస్సీ ద్వారా అన్యాయం జరిగిందని గిరిజన గురుకుల ఉపాధ్యాయుల రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నాయక్ అన్నారు. ఆదివారం అల్లూరి జిల్లా పాడేరు కేంద్రం ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1143 మంది మెగాడిఏసి వల్ల రోడ్డున పడాల్సిన పరిస్థితి నేడు వచ్చిందని, దీనిపై ప్రభుత్వం స్పందించి తగు న్యాయం చేయాలన్నారు. ఈ మెగా డీఎస్సీ వల్ల 15 నుండి 20 సంవత్సరాలు పనిచేసిన గిరిజన గురుకుల ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతుందన్నారు.

# నారాయణస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

చంద్రశేఖరపురం ప్రజలకు చేరువ ప్రతినిధి



మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో ఆదివారం ఆలయ కార్య నిర్వహణ అధికారి గిరిబాబు నరసింహబాబు, వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ముందుగా దేవస్థానం అర్చకులు స్వామివారి మూలవిరాట్ కు పూలమాలతో అలంకరించి పంచామృతం అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో ప్రత్యేకంగా గోపూజ కార్యక్రమం నిర్వహించగా గోపూజ కార్యక్రమం కు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులు మహా నైవేద్యంతో గుడి చుట్టూ ప్రదక్షిణాలు చేసి స్వామివారికి ప్రసాదాలు సమర్పించడం జరిగింది. ఆదివారం కావడంతో భక్తులు స్వామివారిని అధిక సంఖ్యలో దర్శించుకోవడం జరిగిందని ఆలయ కార్యనిర్వహక అధికారి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడడం జరిగిందన్నారు.

# ప్రజల చేతిలో పాశుపతాస్త్రం సమాచార హక్కు చట్టం

**- రా వి స స ఉపాధ్యక్షులు షేక్ నజీర్ భాష.**

కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి

ఆదివారంజాతీయ సమాచార హక్కు చట్టం దినోత్సవం ' 20వ వార్షికోత్సవం సందర్భంగా కనిగిరి పురపాలక సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ఉపాధ్యక్షులు షేక్ నజీర్ భాష'ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రజల చేతిలో పాసు పతాస్త్రం సమాచార హక్కు చట్టం అని స్వాతంత్రం వచ్చిన తరువాత రూపొందించిన మహత్తరమైన, విశిష్టమైన, విన్ను తనమైన చట్టం సమాచారహక్కు చట్టమని, ఇది సామాన్య చేతిలోపాసుపతాస్త్రం లాంటిదని ఈ చట్టాన్ని ప్రతి ఒక్కరూ అవగాహనతో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ చట్ట ముఖ్య ఉద్దేశం పౌరులకు సమాచారాన్ని శీఘ్రంగా, సులభంగా, అందజేసి పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం, అవినీతి, అధికార, బాధ్యత రహిత్యాన్ని , అరికట్టడమేనని అన్నారు. మున్సిపల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం గ్రామ కార్యదర్శి నుండి రాష్ట్రపతి వరకు ఈ చట్టానికి జవాబుదారులేనని ఈ చట్టానికి ఎవరు మినహాయింపు లేదని, ప్రభుత్వ అధికారులు స.హ .చట్టం తము నిర్వహిస్తున్న బాధ్యతలలో ఇది ఒకటని గుర్తుంచుకోవాలన్నారు. సమాచార




హక్కు చట్టం దరఖాస్తును స్వీకరించేందుకు తిరస్కరించిన, తప్పుడు సమాచారం, అసంతృప్తి , ప్రక్కదోవ పట్టించే, సమాచారం ఇచ్చిన అధికారులకు 25వేల రూపాయలు జరిమానా విధించి చట్టపరమైన చర్యలు కూడా ఉంటుందని అన్నారు. ఈ చట్టాన్ని దుర్వినియోగం కాకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రజలకు, అధికారులకు ఉందని తెలియజేశారు. అనంతరం మున్సిపల్ కార్మికులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు రంగారావు, నాసర్, అశోక్, కిరణ్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# లక్ష్మయ్య కుటుంబాన్ని పరామర్శించిన దేవరకొండ

గుడ్లూరు ప్రజలకి చేరువ ప్రతినిధి



గుడ్లూరు మండలం దారకానిపాడు గ్రామంలో ఈ ఏడాది విజయదశమి రోజున కారు ప్రమాదానికి గురైన తిరుమలశెట్టి లక్ష్మయ్య కుటుంబాన్ని కాపుల ఆరాధ్య దైవం వంగవీటి మోహన రంగా విగ్రహ కమిటీ అధ్యక్షుడు (కావలి కి చెందిన) దేవరకొండ శ్రీనివాస్ తమ మిత్ర బృందం, స్థానిక కాపు యువకులతో కలిసి పరామర్శించి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ స్నేహం ముసుగులో ఇంత పాశవిక చర్యకు ఒడిగట్టడం దారుణమని ,అభం శుభం తెలియని చిన్నారులను చూస్తే గుండె తరుక్కుపోతుందనీ . క్షతగాత్రులైన భార్గవ్ పవన్ అను ఇరువురు కుర్రాళ్ళ పరిస్థితి విని ఆ కుటుంబం దీనస్థితి చూస్తే ఎవరికైనా మనసు కకావికలం అవుతుంది. నిందితులకు కఠిన చట్టపరమైన శిక్షలు అమలు అయ్యే విధంగా కూటమి నేతలు, నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ , పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకు వెళ్తామని అలాగే లక్ష్మయ్య కుటుంబానికి అండగా ఉంటామన్నారు. వారి భార్య సుజాత కి తమ వర్గీయుల తరపున 50 వేల రూపాయలు ఆర్థిక సాయం చేసి కాపు సామాజిక వర్గం పట్ల తమ సంఘీభావం తెలిపారు. ముందుగాగుడ్లూరు మండల జనసేన నాయకులు మూలగిరి శ్రీనివాస్ అన్నంగి చలపతి ఇచ్చిన సమాచారం మేరకు ఉలవపాడు మండలం బద్దిపూడి కి చెందిన గొలకారం సురేంద్ర ఆద్వర్యంలో స్థానిక యువకులు కొరివి శివాజీ సొధం మస్తాన్ లింగిశెట్టి ప్రసాద్ కంతా హజరత్తయ్య పాజర్ల సర్పంచ్ పాటి వెంకటేశ్వర్లు బంకా మురళి కావలి కి చెందిన మిత్ర బృందం ఓగిరాల సుధాకర్ మొగిలి శెట్టి ఆనందరావు పసుపులేటి బాబురావు కనకకిరీటీ రామకృష్ణ సాధు శ్రీధరరావు పెద్ది శెట్టి మాల్యాద్రి పాల్గొన్నారు.

# అలాగాయపాలెంలో ధ్వజస్తంభం, విగ్రహ ప్రతిష్ట

ఉలవపాడు ప్రజలకి చేరువ ప్రతినిధి




ఉలవపాడు మండలం లోని అలాగాయ పాలెం లో శ్రీ హనుమాన్ లక్ష్మణసీతా సమేత కోదండరామచంద్ర స్వామి వారి ధ్వజస్తంభం, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు, కందుకూరు నియోజకవర్గం వైసార్సీపీ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యదవ్ ని ఉలవపాడు మండలం అలాగాయపాలెం నాయకులు ,గ్రామస్తులు స్వయంగా వెళ్లి ఆహ్వాన పత్రిక అందించి ఆహ్వానం పలికారు.

# పోలియో చుక్కల మందుతో చిన్నారులకు రక్షణ: కలెక్టర్ పి ప్రావీణ్య

ప్రజలకి చేరువ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, టీజీఐఎసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కల మందు వేసి, వారిని వ్యాధి నుంచి రక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి చిన్నారికి పోలియో టీకా అందేలా చూడాలని అధికారులు ఆదేశించారు.

# మన్సూర్ పూర్ పాఠశాలలో పోలియో చుక్కల కార్యక్రమం.

ప్రజలకి చేరువ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని మన్సూర్ పూర్ ప్రభుత్వ పాఠశాలలో పోలియో చుక్కల కార్యక్రమం ఆదివారం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆరోగ్య శాఖ సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# సంగారెడ్డి జిల్లా పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న గడ్డం శ్రీనివాస్

ప్రజలకి చేరువ ప్రతినిధి



సంగారెడ్డి పట్టణంలోని మహిళా ప్రాంగణంలో సంతోష్ నగర్ కేంద్రంలో ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో తెలంగాణ నాన్ గజిటెడ్ ఆఫీసర్స్ కోశాధికారి గడ్డం శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ప్రభుత్వ ఆరోగ్య శాఖ నిర్వహిస్తున్న కార్యక్రమాలు ప్రజలకు ఎంతో సులభదాయకమని శ్రీనివాస్ తెలిపారు.

# నేడు ఎక్సైజ్ కార్యాలయం ఎదుట వైసిపి నిరసన

కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి



కల్తీ మద్యానికి వ్యతిరేకంగా ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించినట్లు కందుకూరు వైసిపి పట్టణ అధ్యక్షుడు ఎస్ కే రఫీ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సోమవారం ఉదయం 10:00 గంటలకు మాజీముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం ఇంచార్జ్ బుర్ర మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం కల్తీ మధ్యపానానికి వ్యతిరేకంగా కందుకూరు ఎక్సైజ్ కార్యాలయం ఎదురుగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం వారికి వినతి పత్రం అందజేయడం జరుగుతుందనీ , కావున వైఎస్ఆర్సిపి నాయకులు , మహిళ నాయకులు, కార్యకర్తలు, అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరారు

# గంధ మహోత్సవ వేడుకలో పాల్గొన్న సిఐ భీమా నాయక్,



కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి

కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణం సిఎస్ పురం రోడ్డు నందు వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ హజరత్ మహబూబ్ సుభాని వారి 49వ గంధ మహోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారి దర్గాను సందర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించిన పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్, ఎస్సై లు టి కిషోర్ బాబు, ఎం వెంకటేశ్వర నాయక్, కృష్ణ పావని. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పామూరులో ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన తరువాత రెండవసార్లు ఈ గంధ మహోత్సవ వేడుకలు జరగడం, స్వామివారిని దర్శించుకోవడం తీర్థప్రసాదాలు స్వీకరించడం సంతోషంగా ఉందన్నారు. గంధ మహోత్సవం సందర్భంగా సిఐ భీమా నాయక్ ఆధ్వర్యంలో పట్టణంలో పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సభ్యులు, ముజావర్ ఖాజావలి పాల్గొన్నారు.

# రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి కూటమి లక్ష్యం.





- చంద్రబాబు నాయకత్వంలోనే రాష్ట్రం సుభిక్షం
- మెడికల్ కాలేజీలపై కోటి సంతకాల కార్యక్రమం అవివేకం
- గత పాలనలో విధ్వంసం, దోపిడీ తప్ప అభివృద్ధి లేదు
- ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి

రాష్ట్ర ప్రజలకు సంక్షేమం మరియు అభివృద్ధి అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమతుల్యంగా ముందుకు సాగుతోందన్నారు. కందుకూరు రూరల్ మండలం ఓగూరు గ్రామంలో ఆదివారం ఉదయం రూ. 60 లక్షల విలువైన సీసీ రోడ్లు, 20 లక్ష రూపాయల నిధులతో నిర్మించిన పి. హెచ్.సి భవనం ప్రారంభోత్సవం, మరియు 10.00 లక్షల రూపాయల పంచాయితీ నిధులతో డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఓగూరు గ్రామ ప్రజల ఆదరాభిమానాలు ఎన్నటికీ మరువలేనని, గత ఎన్నికల్లో తనను మంచి మెజార్టీతో దీవించారని, ఈ గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడు తాను కట్టుబడి ఉంటానని గ్రామంలోని అన్ని మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానని ఓగూరు ప్రజలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన అనుభవం ముందు చూపుతో, భవిష్యత్ తరాల కోసం 20 ఏళ్ల విజన్ను తయారు చేసుకొని ముందుకు పోతున్నారని తెలిపారు. గతంలో ప్రతి నియోజకవర్గానికి ఒక ఇంజనీరింగ్ కళాశాల, ప్రతి కుటుంబంలోనూ ఒక సాఫ్ట్వేర్ ఇంజనీర్ తయారయ్యాడంటే అది ఆయన సంస్కరణల వల్లనే అని గుర్తు చేశారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకురావాలని, రాజధాని కట్టాలని, ప్రజల దాహం తీర్చడానికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని ముఖ్యమంత్రి దృఢ సంకల్పంతో ఉన్నారని, 75 ఏళ్ల వయసులో కూడా రాష్ట్ర ప్రజల కోసం రోజుకు 18 గంటలు కష్టపడుతున్నారని ప్రశంసించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ముఖ్యమంత్రి తొలి నెలలోనే అమలు చేయడం ప్రారంభించారని తెలిపారు. మేనిఫెస్టోలో చెప్పిన విధంగా అవ్వాతాతలకు రూ. 4,000, వికలాంగులకు రూ. 6,000, పర్మినెంట్గా మంచానికి పరిమితమైన వారికి రూ. 15,000 పింఛన్లు అందిస్తున్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మూడు గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ రూ. 15,000 చొప్పున, ఆటో డ్రైవర్లకు రూ. 15,000 ఆర్థిక సహాయం, రైతులకు 'అన్నదాత సుఖీభవ' కింద మొదటి విడతలో రూ. 7,000 ఇవ్వడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి ముఖ్యమంత్రి పెద్దపీట వేస్తున్నారని, నియోజకవర్గంలో 650 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 5.5 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ అందించామన్నారు. బీపీఎల్ కుటుంబాలకు రూ. 25 లక్షల వరకు హెల్త్ పాలసీ (ఆరోగ్య బీమా) తీసుకొస్తున్నారని, పేదవాడు ఆరోగ్యపరంగా ఎక్కడా ఇబ్బంది పడకూడదనేది ముఖ్యమంత్రి ఆలోచన అని వివరించారు. కందుకూరు మండలంలో తీవ్రమైన ఫ్లోరిన్ సమస్యతో బాధపడుతున్నారని, ఆ సమస్య పరిష్కార దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సహకారంతో సాగర వాటర్, రామతీర్థం వాటర్ అందించేందుకు రూ. 22 కోట్ల రూపాయలతో జేజేఎం (జెజెఎం) నిధులు మంజూరు అయ్యాయని, టెండర్లు పూర్తయ్యాయని, త్వరలో భూమి పూజ చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు పల్లెటూర్లలో మూడు సెంట్ల ప్లాటు, పట్టణాల్లో రెండు సెంట్ల ప్లాట్లు ఇస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు ఈ గ్రామానికి ప్రైవేట్ ల్యాండ్ను కొని అయినా ప్లాట్లు ఇప్పించేందుకు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన గ్రామ సర్పంచ్ భర్త యనమద్ది సుబ్బారావు 10 కుటుంబాల వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పాత కొత్త నాయకులు అందరూ కలిసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కొత్తగా పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మెడికల్ కాలేజీల విషయంపై 'కోటి సంతకాలు' అని మాట్లాడటం అవివేకం అని, రాష్ట్ర ప్రజలు వారి అనుభవరాహిత్యాన్ని గమనించే 11 సీట్లకు పరిమితం చేశారని మండిపడ్డారు. గత పాలనలో కల్తీ మద్యం వ్యాపారం, ఇసుక, గ్రావెల్ అమ్ముకొని దోచుకున్నారే తప్ప అభివృద్ధి చేయలేదని విమర్శించారు. ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి కి మంచి సలహాలు ఇవ్వాలని, ప్రజలందరూ కూడా అభివృద్ధిని గమనించి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి ఓగూరు గ్రామ మహిళలు యువత పార్టీ నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ప్రకాశం జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు , అల్లం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఓగూరు గ్రామ ప్రజలు ఎమ్మెల్యే ని గుర్రంపై ఊరేగిస్తూ గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రత్నజ్యోతి, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు ధామా మల్లేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు బోగినేని వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు అల్లం వెంకటేశ్వర్లు, అల్లం రాదయ్య, రాయపాటి శ్రీనివాసరావు, ఆంద్రా వెంకటేశ్వర్లు, పచ్చవ తిరుపతి స్వామి, బుర్రా సింగయ్య, పల్లె రఘు, మోహన్ పార్టీ నాయకులు నార్నె రోశయ్య, గుల్ల సుధాకర్, నాదెళ్ల రమణయ్య, వలేటివారిపాలెం సొసైటీ అధ్యక్షులు గుత్తా మహేశ్వరరావు, మండలంలోని అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు మహిళలు యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జెండా మోసిన ప్రతి కార్యకర్తకి చంద్రబాబు, లోకేష్ అండ..

- టీడీపీ కార్యకర్తల త్యాగాలు వెలకట్టలేనివి
- టీడీపీ కార్యకర్తల నిబద్ధత, త్యాగాలు, సేవల్ని ప్రత్యర్థులు సైతం ప్రశంసించాల్సిందే
- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

తూర్పు నాయుడుపాలెం ప్రజలకి చేరువ ప్రతినిధి

తెలుగుదేశం పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, యువనేత లోకేష్ అండగా ఉన్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన పొన్నలూరు మండలం తిమ్మపాలెం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త మాధవ నోసినా కుటుంబ సభ్యులకు ఆదివారం నాడు టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో కార్యకర్తల సంక్షేమ భీమా రూ.5 లక్షల చెక్కును మంత్రి డా.స్వామి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ జెండా మోసిన ప్రతి ఒక్కరికి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, యువనేత లోకేష్ అండగా ఉన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేనివిధంగా టీడీపీ కార్యకర్తల కోసం యువనేత లోకేష్ సంక్షేమ నిధి ఏర్పాటు చేశారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా లోకేష్ తానున్నాననే



భరోసానిస్తున్నారు. టీడీపీ కార్యకర్తల త్యాగాలు వెలకట్టలేనివి, టీడీపీ కార్యకర్తల నిబద్ధత, త్యాగాలు, సేవల్ని ప్రత్యర్థులు సైతం ప్రశంసించాల్సిందేనని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఈ సందర్భంగా కార్యకర్త మాధవ నోసినా కుటుంబ సభ్యులు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేష్, డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి స్వామికి కృతజ్ఞతలు తెలిపారు.

# సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్యానికి మూలం

- ఆర్ డి ఓ జీ కేశవర్ధన్ రెడ్డి

కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి




సమాచారం హక్కు చట్టం (2005) ప్రజాస్వామ్యం నకు మూలం అని ఆర్ డీ ఓ జి. కేశవర్ధనరెడ్డి అన్నారు. ఆదివారం 2005 సమాచారం హక్కు చట్టం వార్షికోత్సవ సమావేశం కనిగిరి ఆర్ డీ ఓ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ ఎవి రవిశంకర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ డివో కేశవర్ధనరెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ శాఖ నుండి ప్రజలకు సమాచారం కావాలంటే నిర్ణిత గడువు ప్రకారం మీరు కోరినవిధంగా ఒక నెల ముందే సంబంధిత సమాచారం హక్కు చట్టానికి జవాబు ఇవ్వడం జరుగుతుందన్నారు. పరిపాలన పారదర్శకత నిమిత్తం ప్రజల అవసరం కోసం సమాచారం హక్కు చట్టం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ 20 సంవత్సరం ల కాలంలో ప్రజానీకానికి సమాచారం హక్కు చట్టం ఆయువు పట్టులాంటిదని అన్నారు. ఈ సందర్భంగా వార్షికోత్సవ ర్యాలీ కనిగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కేశవర్ధనరెడ్డి ఉత్తర్వుల మేరకు అవగాహనాసదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ ఇన్స్పెక్టర్ సుధాకర్ ఎ ఎస్ ఓ రమణారెడ్డి యారువారిపల్లి కనిగిరి గ్రామ పరిపాలన అధికారులు ప్రసాదరెడ్డి మహంకాళిప్రసాద్ హెల్త్ విశ్రాంత ఉద్యోగి పెద్దిరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు